**ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జాబితాలో మరోసారి బేడ (బుడగ) జంగం సామాజిక వర్గాన్ని చేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్ధన**

**25/09/2023 తేదీగల ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం**

| సంవత్సరం | కార్యకలాపం |
|---|---|
| 1950 | 1950, రాజ్యాంగ ఉత్తరువు (షెడ్యూల్డ్ కులాల) ప్రకారం ఇదివరకటి మద్రాసు రాష్ట్రం షెడ్యూల్డ్ కులాల జాబితాలో బేడ (బుడగ) జంగం కులాన్ని చేర్చలేదు. అయితే, ఇదివరకటి హైదరాబాదు రాష్ట్రంలో ఈ కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చడం జరిగింది. |
| 1956 | 1956, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జాబితా (సవరణ) ఉత్తరువులో, ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ ప్రాంత 10 జిల్లాలలో బేడ (బుడగ) జంగం కులం గురించి షెడ్యూల్డ్ కులాల జాబితాలో పేర్కొనడం జరిగింది. |
| 1976 | 1976, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (సవరణ) ఉత్తరువుల ప్రకారం (1976లోని 108వ చట్టం) బేడ (బుడగ) జంగం కులానికి ఎటువంటి ప్రాంతీయ పరిమితులు లేవు) కనుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా ఈ కులాన్ని ఎస్‌సి జాబితాలో చేర్చడం జరిగింది. |
| 2002 | 2002 (2002లో 61వ చట్టం) రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాల) ఉత్తరువులు (2వ సవరణ) చట్టం ద్వారా 1976 సవరణను రద్దు చేయడమయింది. తద్వారా ఎస్‌సి హోదాను క్లెయిం చేయడానికి తెలంగాణ ప్రాంతంలోని 10 జిల్లాల బేడ (బుడగ) జంగం కుల ప్రజలు మాత్రమే అర్హులు. |
| 2014 | ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సమయంలో, 2014, ఏపి పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 5వ షెడ్యూల్‌లోని 28వ విభాగం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి షెడ్యూల్డ్ కులాల జాబితా నుండి బేడ (బుడగ) జంగం సామాజిక వర్గాన్ని తొలగించినట్లు ప్రకటించడం జరిగింది. |

1. సమాజంలో బేడ (బుడగ) జంగం సామాజిక వర్గానికి చాలా తక్కువ సామాజిక హోదా వున్నది, ఇతర షెడ్యూల్డ్ కులాలతో పోల్చుకుంటే ఈ సామాజిక వర్గపు ఆర్ధికపరమైన, విద్యాపరమైన వెనుకబాటుతనం ఎంతో ఎక్కువగా వున్నది. 1976 నుండి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కులాల జాబితాలో ఈ సామాజిక వర్గం ఉన్నప్పటికీ, వారి నిరక్షరాస్యత, వెనుకబాటుతనం వల్ల వారు రిజర్వేషన్ ఫలాలను, ఇతర రాజ్యాంగ ప్రతిఫలాలను కేవలం 1990వ దశక చివరాంకం నుండి

పొందడం ప్రారంభించారు. యువత పాఠశాలలకు వెళ్లడం ప్రారంభించి, వారిలో కొంతమంది ప్రభుత్వ, ఇతర ఉపాధులను పొందుతున్న సమయంలో, 2002లో షెడ్యూల్డ్ కులాల జాబితా నుండి సామాజిక వర్గాన్ని తొలగించడం వారికి కోలుకోలేని దెబ్బగా మారింది. తత్ఫలితంగా, సామాజిక వర్గం షెడ్యూల్డ్ కులాలు లేదా వెనుకబడిన తరగతుల జాబితాలలో దేనిలో కూడా లేదు. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ సామాజిక వర్గ విద్యాపరమైన, ఆర్థిక, సమగ్ర అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపింది, ప్రస్తుతం ఈ వర్గం ఎంతో ప్రభావితమైన దుర్భల పరిస్థితులలో ఉన్నారు. అంటరానితనం, సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన వెనుకబాటుతనాన్ని పరిగణనలోకి తీసుకొంటూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల జాబితాలో తిరిగి చేర్చడానికి బేడ (బుడగ) జంగం సామాజిక వర్గం అత్యంత అర్హమైన సామాజిక వర్గంగా కనుగొనడమయింది.

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌సి జాబితాలో బేడ (బుడగ) జంగం సామాజిక వర్గాన్ని చేర్చాలని అనేక అభ్యర్థనలను స్వీకరించడమయింది. కావున బేడ (బుడగ) జంగం కులానికి చెందిన రాయలసీమ మరియు కోస్తా ప్రాంతాల విద్యార్థులు విద్యాపరమైన సంస్థలలో ఎస్‌సి కోటా ప్రయోజనాలను మరియు ఇతర ప్రయోజానాలను పొందడానికి అనుమతించనగును.

3. ప్రభుత్వం ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన మీదట, 05-09-2019 తేదీగల ఎస్‌డబ్ల్యు (సివి.I) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం. 104 ద్వారా కొన్ని సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వానికి సిఫారసులు చేయడానికి ఏకసభ్య కమీషన్ అధిపతిగా శ్రీ జె.సి. శర్మ, ఐ.ఏ.ఎస్., (రిటైర్డ్) ను నియమించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బేడ (బుడగ) జంగం సామాజిక వర్గాన్ని చేర్చే అంశంపై తన నివేదికను కమీషన్ 15-06-2020 తేదీన సమర్పించింది. ఏకసభ్య కమీషన్ సిఫారసులలో ఒకటి ఈ క్రింది విధంగా ఉంది :-

"1950, రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఉత్తరువు పార్ట్-I ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్‌లోని వరుస సంఖ్య 9లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జాబితాలో బేడ (బుడగ) జంగం సామాజిక వర్గాన్ని తిరిగి చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రతిపాదనను పంపనగును."

4. ఏపి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమీషన్ 26-07-2023 తేదీగల తన లేఖలో శ్రీ జె.సి. శర్మ, ఐ.ఏ.ఎస్., (రిటైర్డ్) గారి అధ్యక్షత వహించిన ఏకసభ్య కమీషన్ చేసిన సిఫారసులను

పంపుతూ, ఈ విషయంలో తదుపరి అవసరమైన కార్యాచరణను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరడమయింది.

5. క్షుణ్ణంగా పరిశీలించిన మీదట ప్రభుత్వం, మంత్రిమండలి సమక్షంలో వారి పరిశీలన నిమిత్తం ఈ అంశాన్ని ఉంచడమయింది. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జాబితాలో బేడ (బుడగ) జంగం సామాజిక వర్గాన్ని తిరిగి చేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని, తదుపరి కార్యాచరణను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వానికి మంత్రిమండలి తీర్మానాన్ని పంపించేందుకు ఏకసభ్య కమీషన్ సిఫారసులను మంత్రిమండలి ఆమోదించింది.

6. అందువల్ల, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జాబితాలో తిరిగి బేడ (బుడగ) జంగం సామాజిక వర్గాన్ని చేర్చే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని కోరడమయింది తద్వారా ఇతర షెడ్యూల్డ్ కులాలన్నియు పొందుతున్న సమాన హక్కులు, పరిరక్షణ, ప్రయోజనాలను వారు కూడా పొందవచ్చు.

తేదీ :
25-9-2023

శ్రీ మేరుగు నాగార్జున
సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి.